


HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 18-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# మునిసిపోల్స్‌కు శరవేగంగా..

పభుత్వానికి చేరిన బీసీ డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులు

34శాతం వరకు రిజర్వేషన్లు కల్పిస్తారనే సంకేతాలు

పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీల పరిమిత జనాభాతో బీసీలకు పెరగనున్న కోటా

పండుగలోపు గెజిట్ వస్తేనే నల్లగొండ కార్పొరేషన్‌కు ఎన్నికలు!

2లో

మునిసిపల్ ఎన్నికల సన్నాహాలు ఒక్కోటి వేగంగా పూర్తవుతున్నాయి. సంక్రాంతి పండుగ ముగిసిన మరుక్షణమే మునిసిపల్ ఎన్నికల షెడ్యూల్ వస్తుందనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఓ వైపు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణకు అవసరమైన సన్నాహాలు చేస్తుండగా, మరోవైపు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌శాఖ రిజర్వేషన్ల ఖరారుకు కసరత్తు చేస్తోంది.

మునిసిపల్ ఎన్నికల్లో కీలకమైన రిజర్వేషన్ల అమలుకు బీసీ డెడికేటెడ్ కమిషన్ రూపొందించిన సిఫార్సుల నివేదికను సోమవారమే రాష్ట్ర మునిసిపల్ శాఖకు అందజేయగా, ఆ శాఖ ఉన్నతాధికారులు రిజర్వేషన్ల ఖరారుపై కసరత్తు చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే ఓటర్ల తుది జాబితా ఖరారు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం ఈనెల 16లోగా పోలింగ్ కేంద్రాలు, లొకేషన్లు, పోలింగ్ స్టేషన్లు, వార్డుల వారీగా ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాలు రూపొందించేందుకు సిద్ధమైంది. ఈలోగా చైర్మన్, మునిసిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారవుతాయని భావిస్తున్నారు.



## వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉంటారు

**కూకట్ పల్లి, జనవరి 17 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల కెపిహెచ్బి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని కూకట్ పల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, ట్రాఫిక్ ఎస్ఐ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను బ్లాక్ స్పాట్ గా గుర్తించి వారు సందర్శించారు. అనంతరం రోడ్డుపై వెళ్లే వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు సిగ్నల్స్‌ను పాటిస్తూ వాహనాలు నడపాలని తెలిపారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు సెంట్రల్ మీడియన్ దాటి రోడ్డు దాటడం వంటి క్రమశిక్షణ రాహిత్య చర్యల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోడ్డు యాక్సిడెంట్ బాధితులు కూడా పాల్గొన్నారు. అలాగే రోడ్డు ప్రయాణికులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

# సికింద్రాబాద్ అస్తిత్వంపై కాంగ్రెస్ దాడి

- గాంధేయ మార్గంలో చేస్తున్న ర్యాలీని అడ్డుకోవద్దు
- అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి
- అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన
- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్




2లో

# సోలాపూర్ మున్సిపాలిటీ లో మెరిసిన తెలంగాణ తేజం..

**సోలాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో గెలిచిన తెలంగాణ బిడ్డ గుర్రం సత్యనారాయణ రామస్వామి..**



**కుత్బుల్లాపూర్, జనవరి 17 (క్రైమ్ మిర్రర్) :** మహారాష్ట్ర లోని సోలాపూర్ లో నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన పద్మశాలి బిడ్డ బిజెపి అభ్యర్థిగా కార్పొరేటర్ గా గెలిచి అందరిని ఆశ్చర్యపరిచాడు.పల్లెర్ల గ్రామానికి చెందిన గుర్రం రామయ్య కుమారుడు సత్యనారాయణ వ్యాపార రీత్యా మహారాష్ట్ర రాష్ట్రంలోని సోలాపూర్ లో నివసిస్తున్నాడు.ఇటీవల జరిగిన సోలాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా 13 వ వార్డు కార్పొరేటర్ గా పోటీ చేశాడు.ఎన్నికలలో గుర్రం సత్యనారాయణ విజయం సాధించారు.పద్మశాలి కుటుంబానికి చెందిన ఈయన కుటుంబం మొత్తం వ్యాపారం నిమిత్తం షోలాపూర్ లో నివసిస్తూ ఉన్నారు.నిత్యం స్థానిక ప్రజలతో సఖ్యతతో ఉంటూ ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ ఉండడం ఇతని గెలుపుకు పునాది అయింది.స్వతహాగా దైవభక్తి ఉండడం సనాతన ధర్మంపై నిత్యం అనేక కార్యక్రమాలు నిర్వహించడం కూడా ఇది గెలుపుకు పునాదిగా మారింది.సోలాపూర్ నగరపాలిక ఎన్నికలలో ఇతనిని గుర్తించిన భారతీయ జనతా పార్టీ నాయకత్వం స్థానిక 13 వ వార్డు అభ్యర్థిగా రంగంలో దింపింది.దాంతో ప్రజాసేవ పై స్పందించే సత్యనారాయణ ను ప్రజలు గెలిపించారు.

మునిసిపోల్స్‌కు శరవేగంగా..

మునిసిపాలిటీల్లో బీసీలకు ఇవ్వాల్సిన రిజర్వేషన్ల కోటాపై బీసీ డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులు ప్రభుత్వానికి చేరాయి. రాజకీయవర్గాల్లో జరుగుతున్న చర్చ ప్రకారం మునిసిపల్ ఎన్నికల్లో బీసీలకు 34శాతం వరకు రిజర్వేషన్లు ఇవ్వాలని కమిషన్ ప్రధానంగా సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు 50శాతానికి లోబడి రిజర్వేషన్ల కోటా నిర్ణయించాల్సి ఉండగా, కమిషన్ రాష్ట్రంలోని మునిసిపాలిటీ జనాభా ఆధారంగా ఈ సిపార్సులుచేసినట్లు చెబుతున్నారు. ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీల జనాభా గ్రామీణ ప్రాంతాల కంటే తక్కువగా ఉండడంతో ఆ రెండు వర్గాలకు కలిపి రిజర్వేషన్లను 15శాతం వరకు ఇచ్చి మిగిలిన 34శాతం బీసీలకు ఇవ్వాలని సూచించినట్లు పేర్కొంటున్నారు. ఎస్టీ, ఎస్సీల జనాభాను ప్రాతిపదికగా చేసుకొని ఎక్కువగా జనాభా ఉన్న వర్గానికి మునిసిపాలిటీల్లో ఎక్కువ వార్డులు కేటాయించి రిజర్వేషన్లు ఖరారు చేస్తారని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీల జనాభా గణనీయంగా ఉన్నచోట్ల రిజర్వేషన్లను ఈ రెండువర్గాలకు 20శాతం వరకు కూడా ఇచ్చే అవకాశం ఉంది. స్వల్ప సంఖ్యలోని మునిసిపాలిటీల్లో ఈ పరిస్థితి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

# సికింద్రాబాద్ అస్తిత్వంపై కాంగ్రెస్ దాడి




**గండిపేట(క్రైం మిర్రర్):** సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహరిస్తుందని మాజీ కౌన్సిలర్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం శనివారం ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి శాంతి ర్యాలీకి మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పిలుపునిచ్చారు. కాగా ఉదయం నుంచే పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి అక్రమ అరెస్టులు చేశారు. ఈ అరెస్టులను ఎస్.వెంకటేష్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని చెప్పి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని పోలీస్ రాజ్యంగా మార్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎస్.వెంకటేస్ మాట్లాడుతూ సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న శాంతియుత ర్యాలీని అడ్డుకోవడం, కార్యకర్తలను అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. గాంధేయ మార్గంలో శాంతియుతంగా చేస్తున్న ర్యాలీని అడ్డుకోవద్దని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చారిత్రక సికింద్రాబాద్ అస్తిత్వం కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని వెల్లడించారు. శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తామన్నా అక్రమంగా అరెస్టులు చేసి, 144 సెక్షన్, కర్ఫ్యూ అమలులో ఉందా అన్నట్లు వేలాధి మంది పోలీసులు వచ్చి ర్యాలీని అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. జంటనగరాలు అంటేనే హైదరాబాద్, సికింద్రాబాద్‌లు గుర్తింపు ఉందని, అలాంటి సికింద్రాబాద్ చరిత్ర, అస్తిత్వం లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ నెల 5వ తేదీన ర్యాలీకి అనుమతి కోరితే ఉద్దేశ పూర్వకంగా శుక్రవారం రాత్రి అనుమతిని రిజెక్ట్ చేశారన్నారు. అరెస్టులతో ఉద్యమం ఆగదన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండ రాజేష్‌యాదవ్, కొంపల్లి జగదీష్, వెంకటరమణ, మంచర్ల చిరంజీవి, ఎడ్లకాడి సూర్యం, సరితా మహేష్, బాలరాజ్‌యాదవ్, ఈశ్వర్, వెంకటేష్, చంద్రశేఖర్, రమేష్, ఎం.ఈశ్వర్, సునీల్, అనిల్, ప్రవీణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# యువత విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడమే సీఎం కప్ లక్ష్యం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని విద్యార్థులు మరియు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి,విద్యతో పాటు పాఠ్యేతర కార్యక్రమాల్లో వారి అంతర్గత ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కప్ 2026 క్రీడా పోటీలు ఈ నెల జనవరి 19 నుండి 23, 2026 వరకు వలిగొండ మండలంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలంధర్ రెడ్డి మండల రెవెన్యూ అధికారి దశరథ్,మండల పంచాయతీ అధికారి సయేదా అర్జునన్ బాను,మండల విద్యాశాఖ అధికారి,వలిగొండ సబ్ ఇన్‌స్పెక్టర్, క్రీడల కన్వీనర్, చండీ,స్పోర్ట్స్ అథారిటీ పీడీ స్వామి దాసు,క్లస్టర్ వైజ్ పీడీలు,నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు (హెడ్ మాస్టర్లు),ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు మండలంలోని వివిధ గ్రామాల నుంచి విద్యార్థులు పాల్గొననున్నారు.ఈ ముఖ్యమంత్రి కప్ 2026 క్రీడా పోటీలు గ్రామ పంచాయతీ స్థాయి మరియు మండల స్థాయిలో నిర్వహించబడతాయని, క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత,నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని నిర్వాహకులు తెలిపారు.విద్యతో పాటు పాఠ్యేతర కార్యక్రమాలపై విద్యార్థులు, యువతను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.అదేవిధంగా,జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు, ముఖ్యమంత్రి కప్ 2026 పై అవగాహన కల్పించేలా వలిగొండ మండల పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించబడిందని తెలిపారు.ఈ ర్యాలీలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని క్రీడల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.మండలంలోని విద్యార్థులు మరియు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్‌లను హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపవద్దు

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్‌లను హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలిపే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని జేఏసీ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు. జేఏసీ అఖిలపక్ష భవిష్యత్ కార్యచరణపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాబోయే రోజుల్లో నిరసన కార్యక్రమాలు తీవ్రతరం చేయాలని అదే విధంగా సోమ, మంగళవారం నిరసన కార్యక్రమాలు చేయాలని దానికి అనుమతి కోరుతూ పోలీస్‌శాఖ వారికి వినతిపత్రం అందించారు. జేఏసీ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాన్ని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్‌లను హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలుపకూడదని సంబంధిత అంశాలపై చర్చకు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తకాల నర్సింగ్‌రావు, రాష్ట్ర సిపిఐ నాయకులు చలసాని విష్ణుమూర్తి, జాగృతి జిల్లా నాయకులు, కె.నర్సింహ్మారెడ్డి, సిపిఐ మండల సెక్రటరీ రుద్రకుమార్, ఆనంద్‌గౌడ్, సి.చిన్న, ఆదిత్య, రియాజ్‌ఖాజా, రమేష్, నర్సింహ్మా, విశాల్, సంతోష్, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లెలగూడ డివిజన్లో పర్యటించిన డిప్యూటీ కమిషనర్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ 59వ డివిజన్ జిల్లెలగూడ లోని గాయత్రి నగర్ లోనీ డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్య మరియు గాయత్రి నగర్ చౌరస్తా నుండి కృష్ణ హాస్పిటల్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నా సందర్భంగా ఆక్రమణలను తొలగించటం తో పాటు వివిధ కాలనిలలో ఉన్నటువంటి సమస్యల గురించి ఈనెల 6న ఫెడరేషన్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా శనివారం నాడు బడంగ్పేట్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ త్రిలేశ్వర్ రావు, శానిటైజింగ్ డిఈఈ అభినయ్ కుమార్, ఏఈ గంగాప్రసాద్ తో ఫెడరేషన్ సెక్రటరీ వంటేరు నర్సిశీహ్మ రెడ్డి సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను కమిషనర్కు వివరించడం జరిగింది. దీనికి డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించి అట్టి సమస్యలను పరిష్కరించమని శానిటైజింగ్ సిబ్బందికి ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి,



వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు, సభ్యులు వీర రాజు, విజయకుమార్, సత్యనారాయణ, విష్ణు, ప్రశాంత్ కుమార్, శ్రీధర్ కుమార్, రామకృష్ణ, రంగయ్య చౌదరి, శ్రీనివాసులు, కార్తీక్ రెడ్డి, సిరా జుద్దిన్, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఈనెల 20న టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా సమావేశం

**హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) హైదరాబాద్ జిల్లాస్థాయి సమావేశం ఈనెల 20వ తేదీన రాంనగర్ లోని రాజ్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లో మాదిరిగా హైదరాబాద్ జిల్లాలో ఫెడరేషన్ కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని, ఇందులో భాగంగా ఇటీవల హైదరాబాద్ లో పనిచేస్తున్న అనేక



మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో సమాలోచన చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 20న జరిగే సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, పలువురు హైదరాబాద్ సీనియర్ జర్నలిస్టులు పాల్గొంటారని, ఈ సందర్భంగా జిల్లా అడ్ హక్ కమిటీ వేయడం జరుగుతుందని తెలిపారు. సభ్యత్వ నమోదు అనంతరం జిల్లా మహాసభ, నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని మామిడి సోమయ్య తెలిపారు. హైదరాబాద్ లో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈ సమావేశంలో పాల్గొని టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు.

# శ్రీ సోమనాథ క్షేత్రంలో... అఖండ మహా మృత్యుంజయ యజ్ఞం

**నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**

**చౌటుప్పల, జనవరి 17(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోనీ శ్రీ సోమనాథ క్షేత్రం లో మాస శివరాత్రి సందర్భంగా శనివారం అఖండ మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహించారు. భక్తులు దంపతులుగా యజ్ఞంలో పాల్గొన్నారు. యాగానంతరం శ్రీ సోమనాథ మహర్షి కి హారతి సమర్పించారు. ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. శ్రీ సోమనాథ మహర్షి ప్రవేశపెట్టిన మనోయోగ సాధన, ప్రకృతి శక్తి ప్రయోగం, యోగ సాధన పద్ధతులను శిక్షకుడు మండలోజు సుభాష్ చంద్ర చారి వివరించారు. 2026 సంవత్సర క్యాలెండర్ ను డాక్టర్ వేముల నరసింహబి యమున దంపతులు, సూరోజు సత్యనారాయణ, బత్తుల శ్రీశైలం చేతుల మీదుగా ఆవిష్కరించారు.



ఈ కార్యక్రమంలో శ్రీ సోమనాథ క్షేత్రం అధ్యక్షుడు బడుగు నరసింహ, ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్, రవీందర్, కృష్ణమూర్తి, రామ్ రెడ్డి, ఈశ్వరయ్య, బడుగు బాలరాజు, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 17(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. మండల వ్యాప్తంగా 22 మంది లబ్ధిదారులకు 22 లక్షల 2552 రూపాయల విలువ గల చెక్కులను అందించారు... ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...





# చేర్యాక్రలో ఘనంగా ఈదమ్మా మందాత బ్రహ్మోత్సవాలు

**పాల్గొన్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(వెల్దండ):** వెల్దండ మండలం చేర్యాక్ర గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ఈదమ్మా మందాత బ్రహ్మోత్సవాలకు శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మవారికి వస్త్రాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ అభివృద్ధి, దేవాలయాల అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేసిందని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా యువతలో ఉత్సాహం పెంచేందుకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలైన యువకులకు గోలి శ్రీనివాస్ రెడ్డి, ఎద్మ సత్యం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యర్థాల పరిష్కారంలో ప్రజల భాగస్వామ్యం పెరగాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్ పేట్ సర్కిల్-16, డిప్యూటీ కమీషనర్ త్రిల్లేశ్వర్ రావు అధ్వర్యంలో బడంగ్ పేట్ సర్కిల్-16 పరిధిలో అన్నీ డివిజన్లలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో పర్యటించడం జరిగినది. ఈ పర్యటనలో సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చెప్పడం జరిగినది. రోడ్డు పరిసరాలలో చెత్త వేయద్దని, తడి-పొడి చెత్త వేరు వేరు చేస్తూ స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని బహిరంగ ప్రదేశాలలో మల మూత్ర విసర్జన చేయరాదని మరియు రెడ్యూస్, రీసైకిల్, రియూస్ వాటిపై అవగాహన కల్పించడం జరిగినది.

# రోడ్డు భద్రతకు పాటుపడతామని ప్రజల ప్రతిజ్ఞ

**నూతనకల్(క్రైమ్ మిర్రర్) :** భద్రత నియమాలు పాటిస్తామని ప్రయాణికులచే ఎస్సై నాగరాజు ప్రతిజ్ఞ చేయించారు. శనివారం మండల కేంద్రంలో ప్రయాణంలో ముందస్తు జాగ్రత్తలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తమ వంతు కృషి చేస్తామని రోడ్లపై ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా అతివేగంగా వెళ్ళమని పౌరులచే నూతనకల్ ఎస్సై పోలీస్ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.అనంతరం మండల కేంద్రంలో ప్రమాద స్థలాలు వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి రోడ్డు నియమ నిబంధనలు, సురక్షిత గమ్యం చేరడం పట్ల అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని బైక్ రైడర్స్ కు సూచించారు.



## జన ఆరోగ్య సమితి సమావేశం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్) :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జన ఆరోగ్య సమతి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఉప కేంద్రం పరిదిలో లభించే ఆరోగ్య సేవలు చేపట్టే కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు కనీస అవసరాలపై చర్చించారు. ఆరోగ్య సేవలు అభివృద్ధి చేయడానికి తగు సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో గాజుల చంద్రశేఖర్, నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లిఖార్జున్, చిల్పకుంట్ల సర్పంచ్ అంజపల్లి నర్సమ్మ లక్ష్మయ్య, ఎంఓ ఆశ్రిత, సిహెచ్ఓ చరణ్ మండల అధికారులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీకి సిద్ధం ఆశీర్వదించండి

**చెవగోని కవిత వెంకటేష్ గౌడ్**



**చౌటుప్పల్. జనవరి17. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డు బీసీ మహిళ రిజర్వేషన్ రావడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అధిష్టానం తనపై నమ్మకం ఉంచి ఆశీర్వదిస్తే.. వార్డు ప్రజల ఆశీర్వాదంతో కచ్చితంగా గెలిచి తీరుతానని చెవగోని కవిత వెంకటేష్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌తోనే మున్సిపాలిటీలు, గ్రామాల ప్రగతి సాధ్యమవుతుందని, మౌలిక సదుపాయాలతో పాటు మరింత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చౌటుప్పల్ మున్సిపాలిటీ అభ్యర్థులను గెలిపించాలని చేవగోని కవిత వెంకటేష్ గౌడ్ మున్సిపాలిటీ ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే లక్షల కోట్లు దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల కుంపటిలోకి నెట్టారని, పది సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు, ఇండ్లు లేని పేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలో రైతులకు 2 లక్షల రుణ మాఫీ,సాగు నీటి కాల్వల అభివృద్ధి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు పథకం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలుచేస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలతో పాటు మున్సిపాలిటీలోని ప్రతి వార్డు అభివృద్ధికి నోచుకుంటుందని తెలిపారు. కచ్చితంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధిష్టానం ఆశీర్వదించి 13వ వార్డులో తనకు అవకాశం ఇస్తే ప్రజల ఆశీర్వాదంతో విజయకేతనం ఎగరేస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## జిల్లా గంగపుత్ర సంఘ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** జిల్లా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ 2026 ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు ఖమ్మం లోని క్యాంపు కార్యాలయంలో ఈరోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగపుత్రులు ఆర్థికంగా రాణించేందుకు, చేపల వృత్తిలో లాభాలు అర్జించేందుకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకొని ముందుకు సాగాలని, ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గంగపుత్ర సంఘ అధ్యక్షుడు కన్నం ప్రసన్న కృష్ణ జిల్లా గంగపుత్ర సంఘ కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించవలసిందిగా కోరారు. దానికి మంత్రిగారు సానుకూలంగా స్పందించినారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా నున్న గంగపుత్రులకు శుభాకాంక్షలు తెలిపారు సంఘ కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు కన్నం ప్రసన్న



కృష్ణ, కోశాధికారి పెద్దపల్లి సుధాకర్, నగర ప్రధాన కార్యదర్శి డోలీ శ్రీనివాస్, జిల్లా యూత్ అధ్యక్షుడు చంద్రగిరి వేణు కార్యదర్శి దేశబోయిన సురేష్, నాయకులు పాకాల ఉపేందర్ దేశబోయిన నాగేశ్వరరావు, నరుగుల బలరాంశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 17(క్రైమ్ మిర్రర్):** కప్ రెండో విడత. విద్యార్థుల్లో, యువతలో క్రీడా స్ఫూర్తి పెంచడానికి సీఎం కప్ దోహదపడుతుందాని, పల్లెల నుండి ప్రపంచ స్థాయికి విజేతల కొరకు సీఎం కప్ అని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ సందర్భంగా అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మండలంలోని పైన చూపిన సర్కులర్ నాలుగు క్లస్టర్ ఫిజికల్ డైరెక్టర్, మన మండల విద్యాధికారి వీటికి సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇతర విషయములు చూసుకుంటారు. ముందుగా గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గం స్థాయి, జిల్లా స్థాయి లో పోటీలు జరుగును



అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంఈఓ, ఎంపీ ఓ, ఎస్సై, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రశాంత వాతావరణం ఉండాలి

- ప్రతికార దాడులు చేసుకోవద్దు
- తమ్మారం గ్రామంలో ప్రజలతో మాట్లాడిన జిల్లా ఎస్పీ
- బాధితులకు న్యాయం జరిగేలా పోలీసులు కఠిన చర్యలు
- నిందితులకు శిక్షలు పడేలా కేసులు నమోదు చేశాం
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ

**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :** హుజూర్ నగర్ నియోజకవర్గం చింతలపాలెం పోలీస్ స్టేషన్ పరిధి తమ్మారం గ్రామంలో శుక్రవారం రోజు జరిగిన దాడి ఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ గ్రామస్తులతో, బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టానికి లోబడి నడుచుకోవాలని చట్టంపై నమ్మకం కలిగి ఉండాలని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన కేసులు నమోదు చేశామని శిక్షలు పడేలా పటిష్టంగా పనిచేస్తామని తెలిపారు.చట్టం పై నమ్మకం ఉంచి సహనంతో ఉండాలని ప్రతీకారంతో పరస్పరం



దాడులు చేసుకోవద్దని సూచించారు. నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని వారికి త్వరలో శిక్షలు పడేలా కఠినంగా దర్యాప్తు చేస్తామని అన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేయడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఎస్పీ వెంట కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐ సందీప్, పరమేష్, నవీన్, సిబ్బంది ఉన్నారు.

## మహిళలకు రోడ్ సేఫ్టీ మరియు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య

**ఎల్బీనగర్ జనవరి 17, (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** కొత్తపేట డివిజన్లోని న్యూ మారుతి నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద మహిళలకు రోడ్ సేఫ్టీ మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏసీపీతో పాటు చైతన్యపురి సిఐ సైదులు, సెక్టార్ సబ్ ఇన్స్పెక్టర్ భద్రయ్య, ఇతర పోలీసు సిబ్బంది కలిసి నిర్వహించారు. న్యూ మారుతీ నగర్ కాలనీ ఈసీ మెంబర్ తాళ్లపల్లి సుజాత, ముద్దం సంతోషి, విజయ మరియు కాలనీకి సంబంధించిన మహిళలు హేమలత, రామేశ్వరి, మాధవి కాలనీ పారిశుద్ధ మహిళలు, ప్రతిభ వారి మిత్రుల బృందం పాల్గొన్నారు. వీరితో పాటు న్యూ మారుతి నగర్ కాలనీ అధ్యక్షులు నీరంకి రవి, సెక్రటరీ రాళ్లపల్లి ప్రభాకర్, కోశాధికారి శ్రీనివాస్, ఆశిష్ రావు, బి. అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా బాటలో విద్యుత్ సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన

**పెద్దపల్లి జిల్లాకమాన్‌పూర్, క్రైమ్ మిర్రర్.జనవరి 17: న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపట్టిన ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా, కమాన్‌పూర్ మండల కేంద్రంలోని పలు విద్యుత్ సమస్యలను మంథని ఏడి వెంకట నారాయణ ఆధ్వర్యంలో పరిశీలించారు. ప్రజల నుంచి నేరుగా వినిపిస్తున్న సమస్యలను క్షుణ్ణంగా గమనిస్తూ, తక్షణ చర్యలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్, కమాన్‌పూర్ ఏఇ అశోక్,వార్డు సభ్యులు పచ్చునూరి రాజ్ కుమార్, గుంజపడుగు నవీన్, గొట్టే సరిత-సంపత్, నాయకులు గుర్రం లక్ష్మీమల్లు,తోట రాజ్ కుమార్,విద్యుత్ శాఖ సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజా బాట కార్యక్రమం ద్వారా సమస్యలను కార్యాలయాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలన్న ప్రభుత్వ ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోందని పాల్గొన్న ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు అవగాహన కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలంధర్ రెడ్డి మండల రెవెన్యూ అధికారి దశరథ మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ మండల పంచాయతీ అధికారి సయ్యద అర్జుమాన్ బాను పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు 2026 జనవరి 19 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంపై అవగాహన కల్పించారు,అందరూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తప్పకుండా హాజరు కావాలి అని సూచించారు.అలాగే గ్రామ స్థాయి మరియు మండల స్థాయిలో నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీలపై చర్చించి, క్రీడల ద్వారా యువతను ప్రోత్సహించి సమగ్ర (ఆల్‌రౌండ్) అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు,గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





# చిన్ననాటి నుండే హెల్త్ ఫిట్నెస్ ఉండాలి

చిన్నప్పటినుండి చదువుకు ఎంత ప్రాముఖ్యత ఇస్తామో క్రీడలకు కూడా అంతే ప్రాముఖ్యత ఇవ్వాలి

వేల కోట్ల రూపాయల ఆస్తులున్న ఆరోగ్యం లేకపోతే ఏమీ చేయలేం

ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు ఆడటం ఎంత ముఖ్యమో నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవడం, మద్యపానానికి డ్రగ్స్ కి దూరంగా ఉండడం కూడా అంతే ముఖ్యం

క్రీడలు ఆడాలంటూ యువతకు పిలుపు

మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణ కోసం నేను తీసుకున్న మద్యం షాపుల సమయపాలన నిర్ణయాన్ని సహకరించాలని యువతకు చేతులు జోడించి చెప్తున్నా

మద్యానికి డ్రగ్స్ కి బానిసైన యువత తల్లిదండ్రుల ఆవేదన అంతా ఇంతా కాదు

మద్యపానానికి డ్రగ్స్ కి బానిస కాకుండా సమాజాన్ని చైతన్యం చేయడంలో యువత కీలకపాత్ర పోషించాలి

క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవం లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 17(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సంస్థాన్ నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ 5 మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మొదటి బహుమతి గెలిచిన చిమిర్యాల టీం ఫైటర్స్ కి, రన్నరప్ గా నిలిచిన నారాయణపూర్ మండల కేంద్రంకి చెందిన బిజెఆర్ యూత్ టీం లతో పాటు ఈ టోర్నమెంట్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి బహుమతులు అందచేసారు... చిన్ననాటి నుండే చదువుతోపాటు క్రీడలు ఆడడం కూడా అలవాటు చేసుకోవాలని.. ప్రస్తుత సమాజంలో నాణ్యమైన ఆహారం దొరకడం లేదని ఆ ఆహారం తినడం వల్ల అనారోగ్య ల బారిన పడుతూ తొందరగానే మృతి చెందుతున్నారని, అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతిరోజు వ్యాయామం క్రీడలు ఆడితే శారీరక ఆరోగ్యం మెరుగవుతుందని తద్వారా చాలా కాలం జీవించొచ్చు అని అన్నారు... వేల కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నా కూడా ఆరోగ్యంగా లేకపోతే దేనికి పనికిరామని, ఆరోగ్యంగా ఉండాలంటే ఒకవైపు వ్యాయామం క్రీడలాడుతూ నాణ్యమైన ఆహారం తీసుకుంటూ, మరోవైపు మద్యానికి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని కోరారు... మద్యానికి డ్రగ్స్ కు అలవాటైన యువత తల్లిదండ్రుల ఆవేదన అంతా ఇంత కాదని మద్యపానానికి డ్రగ్స్ కు బానిసలు కాకుండా సమాజాన్ని చైతన్య చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు...

### క్రీడలు ఆడాలని యువతకు పిలుపునిచ్చారు

మునుగోడు నియోజకవర్గంలో మద్యాన్ని నియంత్రించడానికి మద్యం షాపుల సమయపాలనలో తీసుకొచ్చిన మార్పులకు అనుగుణంగా యువత సహకరించాలని చేతులు జోడించి చెబుతున్నానన్నారు.. నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఆడడానికి త్వరలోనే గ్రౌండ్ ఏర్పాటు చేయి స్తానని హామీ ఇచ్చారు...





## చందపల్లిలోమృతి దేహం లభ్యం

**పెద్దపల్లి జిల్లా పెద్దపెల్లి క్రైమ్ మిర్రర్ జనవరి 17 న్యూస్ :** చందపల్లి(డబుల్ బెడ్ రూమ్ ) కి చెందిన సయ్యద్ సహద్, తండ్రి పేరు: ఖాదర్, వయస్సు: 19 సంవత్సరాలు, పెద్దపల్లి లోని గౌటు ఐటిఐ కాలేజ్ నందు సెకండియర్ చదువుతున్నాడు. అతను నిన్న తేదీ 16.01.2026 రోజున వారి మేకలు మెపడానికి వెళ్లగా మధ్యాహ్నం అందాదా రెండు గంటల సమయంలో చందపల్లి శివారులోని ఐ83 కెనాల్ (పవర్ హౌస్ దగ్గరలో) నందు మేకలు పడిపోవడంతో వాటిని తీసే క్రమంలో మృతుడు ప్రమాదవషాత్తు



అందులో పడి ఈత రాక కొట్టుకొని పోయినాడు. అతని గురించి వెతుకుతుండగా ఈరోజు ఉదయం పవర్ హౌస్ దగ్గరలో చనిపోయి ఉన్నాడని, అతని తండ్రి ఖాదర్ పిర్యాదు పై కేసు నమోదు చేసి ధర్యాప్తు చెయ్యడం జరుగుతుంది.



## అఖండ జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఎలికట్టి భరత్

**క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:** నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో శ్రీలక్ష్మి తిరుపతమ్మ మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో శనివారం భక్తిశ్రద్ధలతో అఖండ జ్యోతి నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామమంతా "అమ్మా శరణం తిరుపతమ్మ శరణం, స్వామి శరణం గోపయ్య శరణం" అనే నామస్మరణంతో మార్మోగుతూ భక్తిమయ వాతావరణం నెలకొంది. సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన ఈ అఖండ జ్యోతి కార్యక్రమంలో స్వాములు నియమ నిష్ఠలతో మాలధారణ చేసి, శ్రీలక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి అనుగ్రహం కోసం భజనలు, సంకీర్తనలు ఆలపించారు. అఖండ జ్యోతి ప్రజ్వలనతో గ్రామం మొత్తం దైవకాంతితో వెలిగిపోయి, ప్రతి భక్తుని మనసు ఆధ్యాత్మిక భావాలతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఎలికట్టి భరత్ గారు హాజరై జ్యోతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ సంప్రదాయాలు, ఆచారాలు, ధార్మిక కార్యక్రమాలు తరతరాల వరకు నిలవాలంటే ఇలాంటి భక్తి కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. స్వాములు దీక్షా నియమాలు పాటిస్తూ సమాజానికి ధర్మబద్ధమైన మార్గదర్శకులుగా నిలవాలని పలు సూచనలు చేశారు. అలాగే గ్రామ ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించడంలో నామస్మరణకు విశేష ప్రాధాన్యత ఉందని తెలిపారు. శ్రీలక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి కృపతో లక్ష్మీదేవి గూడెం గ్రామ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంటా స్వాతి నరసయ్య గురు స్వామి వెంకట స్వామి లక్కపాక నాగయ్య స్వామి చింతకాయల గురవయ్య స్వామి పేరపాక జోజయ్య స్వామి గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిద్దిపల్లిగ్రామసర్పంచ్ బంగారుకళ్యాణిఅక్షరాబ్యాసం అన్నప్రాసన్న కార్యక్రమం నిర్వహించారు

**పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ క్రైమ్ మిర్రర్.జనవరి 17 న్యూస్ :** ఈరోజు సిదిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్ లో పోషణ అభియాన్ అక్షరాభ్యాస కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి ,ఉపసర్పంచ్ సర్పంచ్ కొత్తపల్లి సతీష్,అంగన్వా టీచర్ లక్ష్మి , ఘాచీవీ శ్రీలత, ఆశ వర్కర్ శ్రీలత అలాగే సిద్దిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్ తో స్కూల్ సమస్య ల గురించి విచారించిరూ అనంతరంసిద్దిపల్లె లోని సమస్యల గురించి సర్పంచ్ తెలుసుకొని అతి త్వరలో సమస్యలు పరిష్కారం కోసం కష్టపడతానని స్థానికులకు మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్. సభ్యులు ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది



# సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా "తీన్మార్ మల్లన్న" జన్మదిన వేడుకలు

- టిఆర్పీ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో గుడిలో పూజలు, పేదలకు రగ్గుల పంపిణి
- రాష్ట్ర కార్యదర్శి రమేశ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం, పండ్ల పంపిణి
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ మునిపల్లి మండలం లో భారీ చేరికలు
- నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణి





**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 17:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పుట్టిన రోజును శనివారం టిఆర్పీ పార్టీ శ్రేణులు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యమాన్నీ ఉధృతంగా ముందుకు తీసుకెళుతున్న తమ నేత తీన్మార్ మల్లన్న పై అభిమానంతో పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. శు క్రవారం రాత్రి నుండే మల్లన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ జ్యోతి పండల్ రోడ్ల పై పడుకున్న నిరాశ్రయులకు రగ్గుల పంపిణీ చేశారు. జహీరాబాద్ నియోజకవర్గం బస్ స్టాప్ లో, వివిధ ప్రాంతాల్లో అనాధలకి, అభాగ్యులకి రగ్గులు పంచి చలి నుండి కొంత ఉపశమనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ హర్ష, జహీరాబాద్ మండల అధ్యక్షుడు రాకేష్, సచిన్ లతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి పండాల్ మాట్లాడుతూ.. ఎంతోమంది అభాగ్యులకి, బీదలకి, నిరుపేదలకి అండగా ఉంటూ వివిధ రకాలుగా సేవ చేస్తున్న మల్లన్న జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. శనివారం ఉదయం జహీరాబాద్ నియోజకవర్గం శివాలయం లో తీన్మార్ మల్లన్న గ జన్మదినం సందర్భంగా ప్రత్యేక అర్చన, పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యంలో టీఆర్పీ పార్టీ నాయకులు జహీరాబాద్ మండల అధ్యక్షుడు రాకేష్, ఉమ్మడి మెదక్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ హర్ష, ఝరసంఘం అధ్యక్షుడు సంగమేష్, కోహీర్ మండల్ అధ్యక్షుడు గోపాల్, సచిన్, మొగుడమల్లీ సోషల్ మీడియా ఇంచార్జ వీరేశం, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ:**

తీన్మార్ మల్లన్న పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాజ్యధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేశ్ యాదవ్ ఆధ్వర్యంలో.. సంగారెడ్డి లొని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం, పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. రాబోయే బీసీ రాజ్యం లో తెలంగాణ ప్రజలకు విద్యా, వైద్యం ఉచితంగా ఇస్తామని అన్నారు. పేదలు ఎవరు కూడ అనారోగ్యంతో భాదపడకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిఆర్పీ సంగారెడ్డి మండల అధ్యక్షులు రవి, మునిపల్లి అధ్యక్షులు యూసుఫ్, ప్రభు, సాయి కుమార్ గౌడ్, నరేష్, సాయి కుమార్ ముదిరాజ్, అబ్దుల్, తాహేర్ లు పాల్గొన్నారు.

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ మునిపల్లి లొ చేరికలు:**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ శ్రీన్మార్ మల్లన్నకు సంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడు కొనిదొడ్డి నరసింహ, సంగారెడ్డి జిల్లా కార్య కార్యదర్శి వరప్రసాద్ లు పార్టీ శ్రేణుల తొ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ధనసిరి గ్రామంలో వివిధ పార్టీల నుంచి సుమారు 60 మంది పార్టీలో చేరారు. అనంతరం అందరు కలిసి తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు జయువుకున్నారు. ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి మండల అధ్యక్షుడు శ్రీను, మొగుడంపల్లి మండల ప్రధాన కార్యదర్శి లతీఫ్, మొగుడంపల్లి యూత్ అధ్యక్షులు మహేష్, మండల్ సోషల్ మీడియా కన్వీనర్ సుభాష్ సాగర్ పాల్గొన్నారు.

**నారాయణఖేడ్ లొ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు:**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినాన్ని పురస్కరించుకుని, శనివారం నాడు నారాయణఖేడ్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రోగుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా చేపట్టిన ఈ సేవా కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, రోగులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ నాయకత్వంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నందరి సాయిలు గండ్ల హరీష్, కార్యకర్తలు రాజు, జమున, లక్ష్మన్‌లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

**రామకృష్ణాపూర్, జనవరి 17 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు భద్రతా సెల్ (పోలీస్, ట్రాన్స్‌పోర్ట్, హెల్త్ విభాగాలు) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఆరైవ్ ఆలైన్--2026" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా తవక్కల్ హై స్కూల్ విద్యార్థులకు పోలీసులు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాల పాటింపు, హెల్మెట్--సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై విద్యార్థులకు వివరించారు. అవగాహన కార్యక్రమంతో పాటు విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన స్థాయిని పెంపొందించే ఉద్దేశంతో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను కూడా నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణే ఈ కార్యక్రమం లక్ష్యమని పట్టణ ఎస్సై భూమేష్ తెలిపారు.



# పెండింగ్ నగర అభివృద్ధి పనులు పూర్తి చేయాలి...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి )జనవరి 17:** పెండింగ్ నగర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఖమ్మం 9వ డివిజన్ రోటరీనగర్ లో 35 లక్షలతో 400 మీటర్ల మేరకు నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని కొత్తగా చూసిన వారు చాలా మార్పు వచ్చినట్లు గమనిస్తున్నారని, పారిశుద్ధ్యం చాలా ఇంప్రూవ్ అయిందని అన్నారు. కార్పోరేషన్ పరిధిలో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులు మిగిలి ఉన్న 4 నెలల సమయంలో కార్పోరేటర్లు పూర్తి చేయించుకోవాలని మంత్రి సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులను చేస్తున్నామని, మనం చేపట్టే పనులు నాలుగు కాలాల పాటు ఉపయోగపడే విధంగా నాణ్యతతో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో ప్రారంభించిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు స్థానిక కార్పొరేటర్లు బాధ్యత తీసుకోవాలని, నష్టపోతున్న పేదలకు ప్రత్యామ్నాయంగా ఇండ్లు, స్థలాలు ఇస్తామని మంత్రి తెలిపారు. టీ.డీ.ఆర్. విధానం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా అమలు చేసేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. రోడ్డు విస్తరణ వల్ల వ్యాపారాలు పెరుగుతాయని, మన ఆస్తులకు విలువ వస్తుందని అన్నారు. సైడ్ డ్రైయిన్స్ మీద ఫుట్ పాత్ పనులు పూర్తి చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణ పనులు చేయాలని అన్నారు.



నగరంలో చేపట్టిన రోప్ వే, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అన్నారు. లకారం నిర్వహణలో లోపాలు ఉన్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని వీటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 35 లక్షల రూపాయల వ్యయంతో సిసి డ్రెయిన్ నిర్మాణ పనులు చేపట్టామని, వీటితో పాటు అవసరమైన పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. 9వ డివిజన్ లో విద్యుత్ స్తంభాల తరలింపు కోసం ఎన్.పి.డి.సి.ఎల్. కు చెల్లింపులు పూర్తి చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మునిసిపల్ ఇంజనీర్లు, ఎన్పిడిసిఎల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

# మీనేపల్లికలాన్ లో మద్యపానంపై నిషేధం.

**గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం..**

**అమ్మితే లక్ష జరిమానా..అమ్మిన వారిని పట్టిస్తే 10 వేల బహుమతి.**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రజల ఆరోగ్యాన్ని,కుటుంబాల ఆర్థిక పరిస్థితిని నాశనం చేస్తున్న మద్యాన్ని కట్టడి చేసేందుకు వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం మీనేపల్లికలాన్ గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం,గ్రామస్తులు నడుంబిగించారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పాలకవర్గం,గ్రామస్తులు అందరూ సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామంలో బెల్ట్ షాపులు నడుపఅబశ్రీశ్రీరాదఅబశ్రీశ్రీని పంచాయతీ కార్యదర్శితో కలిసి తీర్మానం చేశారు. బెల్ట్ షాపుల ద్వారా గ్రామంలో మద్యం విక్రయాలు జోరుగా సాగుతుండటంతో ప్రజల జీవితాలు నాశనం అవుతున్నాయని,ఈ నిర్ణయానికి వచ్చినట్లు గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు తెలిపారు. గ్రామంలో ఎవరూ మద్యం విక్రయించకూడదని, ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే లక్ష రూపాయలు జరిమానా విధించడంతోపాటు చర్యలు తీసుకోవడం జరుగుతుందని



హెచ్చరించారు.అదేవిధంగా గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయిస్తే వారికి పట్టిస్తే పదివేల రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని తిరుమనంలో పేర్కొన్నారు. ఈ మద్యపాన నిషేధానికి గ్రామస్తులు సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ,ఉప సర్పంచ్ అంజయ్య,వార్డు సభ్యులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామిజి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 17(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని శ్రీ అన్నపూర్ణేశ్వరీ నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ షష్టి వార్షికోత్సవం, గీత యజ్ఞ జ్ఞానం, శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి సమేత కాశీ విశ్వనాథ కళ్యాణ మహోత్సవము, ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామీజీ ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, బాలు నాయక్, కొండ రవి,శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.





**చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి..**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** నాంపల్లి మండలానికి చెందిన రిపోర్టర్ గద్దం వెంకటేశ్వర్లు, కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకలను, మర్రిగూడ మండలంలోని విజయ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై, చిరంజీవిని ఆశీర్వదించారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాందాస్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నంనేని రవీందర్ రావు, మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య, సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు..

## మానవత్వం చాటుకున్న కబడ్డీ టీం విజేతలు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ మరియూ పీడీఎస్ యూ, పీవైఎల్ రెండు వేరు వేరుగా క్రీడలు నిర్వహించారు. ఈ మేరకు పీర్లకొట్టం బజార్ టీం రెండు చోట్ల విజేతలుగా నిలిచారు. రెండుచోట్ల ద్వితీయ బహుమతి అందుకున్నట్టు టీం సభ్యులు తెలిపారు. విజేతలకు నిర్వహన కమిటీ తరుపున షీల్డ్ తో పాటు ప్రైజ్ మనీని అందచేశారు. ఈ సందర్భంగా విజేతలకు వచ్చిన రూ. 5000 ప్రైజ్ మనీని ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన గుణగంటి పరమేష్ కు అదించి మానవత్వం చాటుకున్నారు. మానవత్వం చాటుకున్న పీర్లకొట్టం బజార్ కబడ్డి టీంను గ్రామస్తులు అభినందించారు.. ఈ కార్యక్రమంలో కబడ్డి టీం సభ్యులు పుసులు మహేష్, రేసు మహేష్, వెల్మకంటి గణేష్, శిగ మహేష్, బిక్కి సతీష్, పిల్లి మనోజ్, పులుసు ఉమేష్, కారుపోతుల సాయిమంజున్, బొలగాని ఉదయ్, బొలగాని ప్రణయ్ పాల్గొన్నారు..

## జూలపల్లి సర్పంచ్. పోల్ దాసరి వనితగ్రామ సభ నిర్వహించారు..!

**పెద్దపల్లి జిల్లాకమాన్ పూర్, క్రైమ్ మిర్రర్.జనవరి 17:** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో



శనివారం గ్రామ సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో " గ్రామ సభ " నిర్వహించడం జరిగింది. గ్రామ సమస్యలు గురించి తెలుసుకోవడం జరిగింది అనంతరంకార్యదర్శి అంబటి శంకర్ గారికి తక్షణమే పరిష్కార దిశగా సూచనలు ఇవ్వడం జరిగిందిఈ గ్రామసభలో ఉప సర్పంచ్ గద్దం రాజమహేందర్, పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్ ,వార్డు సభ్యులు, గ్రామస్థాయి సిబ్బంది కారోబార్ బర్ల భూమయ్య,ఆశ కార్యకర్తలు వివో ఏలు అంగన్వాడి టీచర్లు రాజకీయ నాయకులు గ్రామ ప్రజలు మహిళలు అందరూ పాల్గొనడం జరిగింది

# బీఆర్ఎస్ పార్టీ సమన్వయ సమావేశం..! బాకీ కార్డుల పంపిణీ..!!





**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 17:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్, జిన్నారంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉధ్యమకారుడు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యం లో బీఆర్ఎస్ పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, జిన్నారం మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ సాయి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తదితర నాయకులు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని విజయం వైపు నడిపించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఐక్యంగా పనిచేయాలని, పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో పోరాడాలని పిలుపునిచ్చారు. అంతకుముందు గడ్డపోతారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైన విషయాన్ని ప్రజలకు గుర్తు చేస్తూ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల గ్యారంటీ కార్డు ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇవ్వవలసిన హామీల బాకీ కార్డులను ప్రతి వార్డు వరకు తీసుకెళ్లి అందించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు సి.జీ.ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి గారు, మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి గారు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేష్ గారు, స్థానిక ఇన్‌చార్జులు శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ యాదవ్, జగన్నాథ్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- శివరాంపల్లిలో సీఎం కప్ క్రీడా పోటీల టార్చ్ ర్యాలీ
- హజరైన రాజేంద్రనగర్ మండల తహసీల్దార్ రాములు, ఎంఈవో శంకర్‌రాథోడ్‌లు



**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొని రాణించాలని రాజేంద్రనగర్ మండల తహసీల్దార్ రాములు, ఎంఈవో శంకర్‌రాథోడ్‌లు అన్నారు. సీఎం కప్ క్రీడా పోటీల టార్చ్ ర్యాలీని శనివారం శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ క్రీడలు క్లస్టర్, మండల్ లెవల్‌లో జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు, కాన్స్టెన్సీ లెవల్ ఫిబ్రవరి 3 నుంచి 12వ తేదీ వరకు, జిల్లాస్థాయి పోటీలు ఫిబ్రవరి 20 నుంచి 23 వరకు జరుగుతాయన్నారు. క్రీడల్లో పాల్గొనాలనుకునే వారు ఆన్‌లైన్‌లో పేర్లు మనోదు చేసుకోవాలన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, ఉత్తేజం వస్తుందని అన్నారు. జాతీయ స్థాయి సర్టిఫికెట్ పొందిన క్రీడాకారులకు ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్ ఉంటుందని అందుకు రోజు ఉదయం సాయంత్రం విద్యార్థులు తమ తమ పాఠశాలల్లో ప్రాక్టీస్ చేసుకోవాలని సూచించారు. క్రీడా ర్యాలీ శివరాంపల్లి హై స్కూల్ నుంచి 294 పిల్లర్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనునాయక్, జోనల్ ఇన్‌చార్జీ గాంగ్యానాయక్, డిఎస్‌వో వెంకటేశ్వర్లు, జీహెచ్‌ఎం భూక్య శ్రీనునాయక్, నాయకులు పడమటి శ్రీధర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జోనల్ సెక్రటరీ గాంగ్యానాయక్, యూనియన్ నాయకులు సుదర్శన్, వెంకటయ్య, యాదగిరి, జనార్ధన్‌చారి, పిడి జ్యోతి, ఉపాధ్యాయులు సరళమ్మ, నర్సింహ్మాచారి, సుధాకర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో దూసుకుపోతున్న భారతీయ జనతా పార్టీ

**గండిపేట(క్రైం మిర్రర్):** దేశంలో ఏ ఎన్నికలు వచ్చిన అందులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల విజయాలు ఖాయమవుతున్నాయని డివిజన్ అధ్యక్షులు సులిగే వెంకటేష్ అన్నారు. మహారాష్ట్ర మున్సిపల్ ఎలక్షన్స్‌లో భారతీయ జనతా పార్టీ విజయదుందుబి మోగించిన సందర్భంగా హైదర్‌గూడ చౌరస్తాలో సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ముంబై కార్పొరేషన్‌ను శివసేన గుప్పిట్లో ఉండే కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకోవడం ఎంతో సంతోషమని అన్నారు. మునుముందు హైదరాబాద్ కార్పొరేషన్ కూడా బీజేపీ కైవసం చేసుకోబోతుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కొమురయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు విజయ్‌కుమార్, కిరణ్, కె.కృష్ణ, డివిజన్ ప్రధాన కార్యదర్శి రావుల జగన్, పెంజర్ల వెంకట్‌రెడ్డి, ఎస్.బి.హరినాథ్, హరి, జయనంద్‌రెడ్డి, శశికాంత్‌శర్మ, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్‌చారి, భరత్, బాలకృష్ణ, అనురాధ, ప్రవీణ్, అమర్, శ్రీనివాస్, సతీష్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## మల్లమ్మ కుటుంబానికి ఉపాధ్యాయుల చేయూత.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని వట్టిపల్లి యూపిఎస్ పాఠశాలలో, స్కావెంజర్ గా పని చేస్తున్న, ఎడ్ల మల్లమ్మ కుమారుడు, ఎడ్ల సురేష్ వారం రోజుల క్రితం, అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయ బృందం, మల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఐదు వేల రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్వాయి వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు నాగయ్య, మంజుల, బాలాజీ నాయక్, లక్పతి, పల్లవి, సుచరిత ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని చంద్ర రెడ్డి గార్డెన్స్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సి.జి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్దన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నియమించిన ఇన్‌చార్జ్, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని విజయ పథంలో నడిపించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి గారు.. మాట్లాడుతూ, ఎన్నికల గ్యారంటీ కార్డు ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీలకు సంబంధించిన బాకీ కార్డులను ప్రతి వార్డు, ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఇన్‌చార్జులు ఆర్.సి.పురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, మాజీ జడ్పీటీసీ కుమార్, మాజీ ఎంపీపీ భాస్కర్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వికలాంగులను మానవత్వంతో ఆదరించాలి



**హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయకుమార్..**

**కుత్బుల్లాపూర్ణ జనవరి 17 (క్రైమ్ మిర్రర్) :** నిరాధారణకు గురైన వికలాంగులను స్వచ్ఛంద సంస్థల,దాతల చేయూత ఎంతో అవసరమని,మానవత్వంతో ఆదరించాలని హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్ అన్నారు.జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుమ్ నగర్ లో గల అశోకచక్ర వికలాంగుల సంక్షేమం సంఘం కార్యకయంలో హెల్పింగ్ హార్ట్ సొసైటీ ఆధ్వర్యంలో వారి స్నేహితులు శ్రీకాంత్ సౌజన్యంతో ఎల్లమ్మబండ ప్రాంతానికి చెందిన సంఘ సేవకురాలు ఉష సంక్రాంతి పండుగ సందర్భంగా వికలాంగుల మధ్యలో పండుగ జరుపుకోవాలని 15 మంది వికలాంగులకు దుప్పట్లు సొసైటీ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ సమాజంలో వికలాంగులను చిన్నచూపు చూడకుండా వారిలో మనో ధైర్యం నింపాలాన్నారు. అశోకచక్ర వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కురాల ఏసుబాబు మాట్లాడుతూ తమపై స్వచ్ఛందసంస్థలు, దాతలు సంఘ సేవకులు చూపుతున్న ఆదరణకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు.సంఘం తరఫున ప్రతి ఒక్కరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా ఫౌండేషన్ అధ్యక్షులు డి.శ్రవణ్ కుమార్ దుర్యోధన వీరమని,అశోక చక్ర దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి.రమ,కోశాధికారి బి.విజయ,ప్రచార కార్యదర్శి టి.శంకర్, .శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య,కరుణ, శిరీష,లక్ష్మి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# ఆ రివాల్వర్ ఎక్కడ..?

**మిస్టరీగా మిగిలిన ఎస్ఐ తుపాకీ ఆచూకీ**

**రెండునెలలైనా దొరకని ఆయుధం ఆనవాలు**

**ఎస్ఐ తీరుతో తలలు పట్టుకున్న అధికారులు**

**స్పందించకుండా వేచిచూస్తున్న పోలీసు బాసులు**

రక్షణ కల్పించాల్సిన అధికారులే నేరాలకు పాల్పడడం, తన సర్వీసు రివాల్వర్‌ను నిర్లక్ష్యంగా పోగొట్టుకోవడం వంటివి హైదరాబాద్ సిటీ కమిషనరేట్ ఉన్నతాధికారులకు తలనొప్పిగా మారాయి. ఒకవైపు రికవరీ సొత్తులో చేతివాటం చూపించడమే కాకుండా ఏకంగా తన వృత్తికే చిరునామాగా నిలిచే సర్వీస్ తుపాకీ విషయంలో ఎటూ తేల్చని పోలీసు అధికారి తీరుతో ఉన్నతాధికారులు సైతం ఈ కేసు ఇక తేలదంటూ గాలికి వదిలేశారా అంటూ ఆ శాఖలోనే పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గత సంవత్సరం నవంబర్ చివరివారంలో వెలుగు చూసిన అంబర్‌పేట పాత ఎస్ఐ భా నుప్రకాశ్ రెడ్డి సర్వీస్ రివాల్వర్ మిస్సింగ్ వ్యవహారం మిస్టరీగానే మారిం ది. రివాల్వర్ పోయిందన్న విషయం వెలుగులోకి వచ్చి రెండునెలలైనా ఇప్పటికీ ఆ సంగతి తేలడం లేదు. పోలీసులు ఈ విషయంలో ఎన్నిసార్లు భానుప్రకాశ్‌రెడ్డిని ప్రశ్నించినా ఒక్కోసారి ఒక్కోలా సమాధానం చెప్పడంతో విచారణ ముందుకు సాగడం లేదని ఒక పోలీసు ఉన్నతాధికారి చెప్పారు. అంబర్‌పేటలో పనిచేసే సమయంలో తన రివాల్వర్ టేబుల్‌లో పెట్టి మరిచిపోయానని చెప్పడంతో మొదలైన ఎస్ఐ భానుప్రకాశ్‌రెడ్డి కథ చివరకు ఎక్కడ పెట్టానో మరిచిపోయాననే వరకు వచ్చింది. రివాల్వర్ మిస్సింగ్‌పై అతను ఒకసారి లాడ్జిలో మరిచిపోయానని, మరోసారి బస్సులో పోయిందని .. ఇలా పొంత న లేని సమాధానాలు చెప్పిన భానుప్రకాశ్ చివరకు రివాల్వర్ సంగతి తనకు తెలియదని, గుర్తులేదని, మీరే వెతికి తెచ్చుకోండంటూ పోలీసులకు చెప్పడంతో వారు నానాతిప్పలు పడుతున్నారు. ఏకంగా డ్యూటీ లో తనతో పాటే ఉండాల్సిన సర్వీస్ రివాల్వర్ మిస్సింగ్‌పై భానుప్రకాశ్‌రెడ్డి చాలా తేలికగా మాట్లాడడం ఆ శాఖలో సీనియర్లంతా ముక్కున వేలేసుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదని, అసలు రివాల్వర్ మిస్ అయిందంటే అది పెద్ద మచ్చగా చూస్తామని వారు అంటున్నారు. ఈ వ్యవహారాన్ని సాగదీయ కుండా రికవరీ బంగారం మాయం కేసులో భానుప్రకాశ్‌ను జైలుకు పంపిన ఉన్నతాధికారులు ఇక ఈ తుపాకీ సంగతి మరిచిపోయేలా చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. అయితే రివాల్వర్‌ను బెట్టింగులో డబ్బుల కోసం ఎవరి వద్దనైనా తాకట్టు పెట్టారా అనే కోణంలో కూడా పోలీసుల విచారణ జరిగింది. ఆ ప్రశ్నలు అడిగినప్పుడు భా నుప్రకాశ్ చాలా తేలికగా మాట్లాడడంపై కొందరు పోలీసు అధికారులు రాయలసీమ జిల్లాల్లో ఈ వ్యవహారం జరిగి ఉండవచ్చని భావించారు. కానీ అక్కడ కూ డా వీరికి ఒక చిన్న క్లూ దొరకకుండా భానుప్రకాశ్ పకడ్బందీగా వ్యవహారం చేసినట్లు చెప్పుకుంటున్నారు. పోలీసు అధికారులు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే రివాల్వర్ మిస్సింగ్‌పై ఆ శాఖలో ఉన్నతాధికారుల నుంచి పెద్దగా స్పందన లేదు. అసలు ఎప్పటికప్పుడు ప్రెస్‌మీట్‌లో కానీ, ఇతర సందర్భాల్లో ముఖ్య అధికారులతో ఈ వ్యవహారం గు రించి అడిగినప్పుడు లోకల్ పోలీసులు చూసుకుంటున్నారని, తప్పకుండా ట్రేసవుట్ చేస్తామని చె ప్పారే తప్ప ఇప్పటివరకు తుపాకీ ఆచూకీ కనిపెట్టలేకపోతున్నారు. విచారణలో భాగంగా సర్వీస్ రివాల్వర్‌ను స్వాధీనం చేసుకుందామని విజయవాడ మొదలు పలు ప్రాంతాల్లో తిరిగిన పోలీసులకు ఎక్కడా ఆ ఆనవాలు కూడా లభించలేదని తెలిసిం ది.



# వృధాగా పోతున్న మంచినీరు ఎవరు పట్టించుకోరు

**సమస్యను పట్టించుకోని అధికారులు,పాలకులు..**

**పైప్ లైన్ పగిలి నెలలుగా రోడ్లపై ప్రవహిస్తున్న మంచినీరు..**

**కుత్బుల్లాపూర్, జనవరి 17 (క్రైమ్ మిర్రర్) ;** పాలకుల నిర్లక్ష్యం,అధికారుల సమన్వయ లోపం ప్రజల పాలిట శాపంగా మారింది. విలువైన మంచినీరు రోడ్లపై గత కొంతకాలంగా ప్రవహిస్తున్న పట్టించుకున్న నాధుడే లేడు.. దీంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,రంగారెడ్డినగర్ డివిజన్ సంజయ్ గాంధీ నగర్ కమాన్ ప్రధాన రహదారి సమీపంలో గల మంచినీటి మ్యాన్ హోల్ కుంచించుకుపోవడంతోపాటు పైప్ లైన్ పగిలి మంచినీరు ప్రధాన రోడ్డు పై ఏరులై పారుతుంది.దీంతో స్థానిక నివసితులు,పాద చారులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు,ప్రజా ప్రతినిధులు సైతం ఆ రోడ్డు గుండానే ప్రయాణిస్తున్నా కనీసం చూడకపోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాలనీలపై చూపుతున్న శ్రద్ధ బస్తీలలో ఎందుకు చూపడం లేదని వాళ్ళు ప్రశ్నిస్తున్నారు.అధికారులు,పాలకులు నిర్లక్ష్యం వీడి ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుకుంటున్నారు.

# పేకాట రాయుల్లను పట్టుకున్న కూకట్ పల్లి పోలీసులు

**వారి వద్ద నుండి రూ.1,22,450 రూపాయలు,13 సెల్ ఫోన్లు స్వాధీనం**

**కూకట్ పల్లి, జనవరి 17 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ మూసాపేట్ డివిజన్ లో శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో గుట్టు చప్పుడు కాకుండా ఓ ఇంట్లో కొంతమంది పేకాడుతున్నారని వచ్చిన పక్కా సమాచారం మేరకు కూకట్ పల్లి ఎస్సై శ్రీనివాస్ బాబు వారి సిబ్బందితో కలిసి పేకాడుతున్న వ్యక్తులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పేకాట రాయుళ్ల వద్ద నుండి రూ. 1,22,450 రూపాయలు, 6 సెట్లు ప్లేయింగ్ కార్డ్స్, 13 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

